
RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్

దినపత్రిక

వరంగల్ | గురువారం | పేజీలు : 4
సంపుటి : 3, సంచిక : 233 | ఆగస్టు 14, 2025 | వెల : రూ.3-00


కృష్టాష్టమి వేడుకల్లో చిన్నారులదే ప్రత్యేక ఆకర్షణ. కాగా, ఆ సందడిని మరింత ఘనంగా పదిమందికి తెలిసేలా, పలువురికి సంతోషం కలిగేలా చేసేందుకు 'వేద న్యూస్' అవకాశమిస్తున్నది. శ్రీకృష్ణుడు, గోపికల మాదిరిగా ఆయా వేషధారణలో అలంకరించిన మీ చిన్నారుల చక్కటి ఫొటోలను పంపిస్తే.. శ్రీకృష్ణజన్మాష్టమి నాడు 'వేద న్యూస్' తెలుగు దినపత్రికలో ప్రత్యేకంగా ప్రచురిస్తాం. ప్రజలు తమ చిన్నారుల ఫొటోలను 97019 20379 నంబర్‌కు పంపించగలరు. ఫొటోల ఎంపికలో 'వేద న్యూస్' టీమ్‌దే తుది నిర్ణయం.



# మట్టి గణేశుడికే జై

- పీవోపీ విగ్రహాలతో పర్యావరణానికి ప్రమాదం
- ప్రకృతి పరి'రక్షణ'కు మట్టి ప్రతిమలనే పూజించాలి
- జనంలో పెరిగిన అవగాహన.. విఘ్నేశ్ చతుర్థికి సిద్ధమవుతున్న మండపాలు
- సంప్రదాయ పద్ధతిలో నవరాత్రులు ఘనంగా నిర్వహించుకోవాలంటున్న పలువురు

**వేద న్యూస్, హైదరాబాద్ బ్యూరో:**

దేశవ్యాప్తంగా వినాయక చవితి ఉత్సవాలు మరో 10రోజుల తర్వాత ప్రారంభంకానున్నాయి. గల్లీ నుంచి ఢిల్లీ వరకు.. పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ అత్యంత సంతోషంగా నిర్వహించుకునే పండుగ 'గణేశ్ చతుర్థి'. ఈ పండుగను భిన్న మత, కుల, జాతి, ప్రాంత వర్గ ప్రజలు అత్యంత ఆనందంగా నిర్వహించుకుంటారు. 'భిన్నత్వంలో ఏకత్వం భారత వారసత్వం' అని చాటి చెప్పేలా ఈ పండుగను ప్రతీ ఒక్కరు సెలబ్రేట్ చేసుకుంటారు. కాగా, విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి ఉత్సవాలను మట్టి ప్రతిమలతో నిర్వహించుకోవాలని పలువురు సామాజిక కార్యకర్తలు, పెద్దలు సూచిస్తున్నారు. గతంతో పోలిస్తే ప్రజల్లో ప్రస్తుతం కొంత అవగాహన పెరిగిందని, పీవోపీ విగ్రహాలకు నో చెప్పి.. చాలా మంది మట్టి గణనాథులనే పూజిస్తున్నారని వివరిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మరింత విస్తృతంగా మట్టి విగ్రహాలను పూజించడం వల్ల కలిగే లాభాలను ప్రజలందరికీ చేరువయ్యేలా ప్రచారం చేయాలని అభిప్రాయపడుతున్నారు.

– రసాయనాలతో పర్యావరణ సమతుల్యం బ్రేక్

పీవోపీ విగ్రహాల తయారీలో వాడే మూలకాలు మెగ్నీషియం, పాస్ఫరస్, డైహైడ్రేట్స్, జిప్సమ్, కాల్షియం సల్ఫేట్ వంటివి.. కాగా, వీటిని బాగా వేడి చేయగా, వచ్చే మిశ్రమమే ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్. దీనిని విగ్రహ నమూనాకు అనుగుణంగా తయారు చేస్తారు. ఇక వీటిని ఆకర్షణీయంగా మార్చే క్రమంలో వాడే ప్రమాదకరమైన రంగులు క్రోమియం, ఆర్సినిక్, కర్బనం వంటి మూలకాలతో రెడీ చేస్తారు. వీటిని నీటి కొలనులలో, చెరువులలో నిమజ్జనం చేయగా వెంటనే అవి కరగవు. తొందరగా ఇవి కరగకపోగా నీటిని కలుషితం చేసేందుకు అవసరమైన రసాయన చర్యలు జరుపుతాయి. ఫలితంగా నీటిలో లోహాల సాంద్రత పెరిగి, నీటి జీవులైన చేపలు, ఇతర చిన్న చిన్న ప్రాణుల ప్రాణానికి ప్రమాదం ఏర్పడుతుంది. అలా పర్యావరణ సమతుల్య చక్రం దెబ్బతినే పరిస్థితులు

మిగతా 2వ పేజీలో..



# ప్రజల ఆరోగ్యమే మన బాధ్యత

- ఫార్మా, బల్క్ డ్రగ్ కంపెనీలు ప్రమాణాలు పాటించాలి
- పీసీబీ అధికారులపై మంత్రి ఆగ్రహం

**వేద న్యూస్, హైదరాబాద్ :**



రాష్ట్రంలోని పర్యావరణాన్ని పరిరక్షించే ప్రక్రియలో ఫార్మా, డ్రగ్ కంపెనీలు..ప్రమాణాలు పాటించాలని తెలంగాణ అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. బుధవారం సెక్రటేరియట్‌లో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఫార్మా, బల్క్ డ్రగ్ పరిశ్రమల అనుమతుల విషయంలో అవకతవకలపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యూనల్ ముందు ఉన్న కేసులకు సంబంధించిన వివరాలను మంత్రికి పీసీబీ అధికారులు వివరించారు. సీపీసీబీ(సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు)కి అందిన ఫిర్యాదుల వివరాలు కూడా అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖతో సెక్రటేరియట్‌లో బుధవారం ఫారెస్టు మినిస్టర్ ఛాంబర్‌లో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఉన్నతాధికారులతో భేటీ అయ్యారు. కాగా, ఈ సమావేశానికి హాజరైన అటవీ, పర్యావరణ శాఖ ప్రిన్స్‌పల్ సెక్రటరీ అహ్మద్ నదీం, పీసీబీ మెంబర్ సెక్రటరీ రవి, సీఈ రఘు, శ్రీనివాసరెడ్డి, నాగేశ్వరరావు, వెంకన్న, రవిశంకర్, పోచంపల్లి, చౌటుప్పల్, చిట్యాల నుంచి పరిశ్రల ప్రతినిధులు సైతం పాల్గొన్నారు. కాగా, అనుమతులు లేని, అనుమతుల టైం అయిపోయిన కంపెనీలను ఎన్నిసార్లు రైడ్స్ చేశారో..స్థానికంగా గ్రౌండ్ వాటర్ కలుషితం అవుతున్న స్టేటస్ చెక్ చేస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. గ్రౌండ్ వాటర్ కలుషితం అయిన ప్రాంతాల్లో టాస్క్ ఫోర్స్ నుండి డ్రైవ్ చేపించారా? అంటూ మంత్రి ప్రశ్నలు వేశారు. ఎంతటి వారైనా పర్యావరణ పరిరక్షణ ఉల్లంఘిస్తే ఊరుకునేది లేదని అధికారులకు స్పష్టం చేశారు. అవసరం అయితే ప్రభుత్వం తరపున టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేస్తామని మంత్రి వెల్లడించారు. ఆ టాస్క్ ఫోర్స్ కమిటీలో ఒక ఐఏఎస్ ఆఫీసర్, ఒక ఐపీఎస్ ఆఫీసర్, ఫారెస్ట్ అధికారులు, రెవెన్యూ అధికారులు, ఎన్విరాన్మెం టల్ పరిరక్షకులు, సెంట్రల్ పిసిబి అధికారులు కూడా ఇందులో చేర్చి ఉన్నత స్థాయి కమిటీని వేస్తామని స్పష్టం చేశారు. అయితే, ప్రతి ఆరు నెలలకి ఒకసారి ఇన్‌స్పెక్షన్ చేస్తున్నట్టు మంత్రి సురేఖకి పీసీబీ మెంబర్ సెక్రటరీ జి. రవి వివరి ంచారు. కంప్యూటరైజ్డ్ ఇన్‌స్పెక్షన్ ప్రక్రియ కూడా చేపడుతున్నట్టు వెల్లడించారు. జనావాసాలున్న చోట ఫార్మా, బల్క్ డ్రగ్ కంపెనీలు వాటిని స్థానచలనం చేసేందుకు కసరత్తు చేయాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కూడా ఔటర్ రింగు రోడ్డు అవతలనే ఫార్మా కంపెనీలుండాలని చెప్పారని..ఆ మేరకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని మంత్రి గుర్తు చేశారు. ఈ నేపథ్యంలోనే నీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పలు ఫార్మా, బల్క్ డ్రగ్ కంపెనీల ప్రతినిధులు మంత్రికి వివరించారు. నీటి కలుషి తం కాకుండా ఉండేందుకు ఏ చర్యలు తీసుకుంటున్నారో మంత్రికి తెలిపారు. నీటి కలుషితం కావొద్దని భావి తరాలకు నీటి వనరులను అందజేయాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని మంత్రి సురేఖ సూచన చేశారు. పొల్యూషన్ కంట్రోల్ ప్రమాణాలు పాటించని వారిపై చర్యలు తీసుకోవాలని..అందుకు సంబంధించిన నివేదిక ప్రభుత్వానికి అందజేయాలని ఆదేశించారు.



# 'డబుల్' ఇండ్లు చెత్తమయం!?

- షాద్‌నగర్ టూబీహెచ్‌కే హౌజెస్ కథ గింతేనా ఇగ?
- సోలిపూర్ ఇండ్ల వద్ద కంపు కొడుతున్న పరిసరాలు
- నిర్మాణాలు పూర్తయి నాలుగేండ్లు దాటుతున్నా పట్టింపు లేదు
- అర్హులకు అందని ద్రాక్షగానే 'డబుల్' ఇండ్లు
- మరమ్మతులకు మంజూరైన రూ.7 కోట్లు బకాయిలకే
- మళ్లీ మొదటికి వచ్చిన 'డబుల్' ఇండ్ల పంపిణీ కథ..!

**వేద న్యూస్, షాద్ నగర్:**

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు చెత్తమయంగా మారాయి.! అవునండీ.. మీరు చదివింది నిజమే.. 'డబుల్' ఇండ్ల పరిసరాలు కంపు కొడుతున్నాయి. నిర్మాణాలు పూర్తయి నాలుగేండ్లు దాటుతున్నా కనీసంగా పట్టింపు లేకపోవడంతో దుర్గంధపూరితంగా మారాయి. సోలిపూర్ వద్ద నిర్మించిన ఇండ్ల దుస్థితి ఇది..

గత ప్రభుత్వం చేపట్టిన 'డబుల్' ఇండ్ల పథకంలో షాద్ నగర్ నియోజకవర్గానికి 1,720 ఇండ్లు మంజూరయ్యాయి. వీటిలో 1,300కు పైగా ఇండ్లు పట్టణ శివారులోని ప్రశాంత్ నగర్ కాలనీ శివారులో ఉన్నాయి. రూ.85.68 కోట్ల అంచనాలతో 2018లో నిర్మించే తలపెట్టిన ఈ ఇండ్లను 2021 నాటికే పూర్తి చేశారు. అయితే గత ప్రభుత్వం ఈ ఇండ్లను పంచకుండా జాప్యం చేసింది. 2023 ఎన్నికలకు ముందు ఇక్కడికి వచ్చిన నాటి మంత్రి కేటీఆర్ నామమాత్రంగా ఓ పదిమందికి మాత్రం ఇంటి పట్టాలు ఇచ్చారు. అప్పటి నుంచి ఇండ్ల పంపిణీ కథ అక్కడే ఆగింది. ప్రస్తుత కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి వచ్చిన తర్వాత స్థానికులకు ఇండ్లు ఇచ్చేందుకు సిద్ధమైం



మిగతా 2వ పేజీలో..

వేద న్యూస్



# మట్టి గణేశుడికే జై



ఏర్పడుతాయి. పీవోపీ విగ్రహాలు కరిగిన తర్వాత అవి నీటి అడుగు భాగంలో పొరలా ఏర్పడుతాయి. ఈ పొర నీటిని భూమిలోనికి ఇంకనివ్వదు. ఫలితంగా భూగర్భజలాలు అడుగంటిపోయే తీవ్రప్రమాదం పొంచి ఉంటుంది. ఈ నేపథ్యంలో ఈ విషయాలన్నింటినీ ప్రభుత్వం ప్రజల దృష్టిలో ఉండేలా చైతన్యం కలిగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పర్యావరణవేత్తలు, బుద్ధిజీవులు కోరుతున్నారు.

**– పీవోపీ విగ్రహాల వాడకం రాజ్యాంగ ధిక్కరణే!**

భారత రాజ్యాంగం అధికరణ 51-ఏ(జీ) ప్రకారం పర్యావరణ రక్షణ, అభివృద్ధి, సహజ వనరులు అడవి, నదులు, చెరువులు, కుంటలు రక్షించుకోవడం, వన్యప్రాణుల పట్ల కనికరం కలిగి ఉండటం భారత పౌరుల ప్రాథమిక విధి. భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు సూచన మేరకు భారత ప్రభుత్వం ఈ విషయాలపై చట్టం కూడా చేసింది. పర్యావరణ పరిరక్షణ చట్టం-1986 ప్రకారం ప్రకృతికి ఎవరూ హాని కలిగించకూడదు. ప్రకృతికి హాని కలిగించే వారిపైన ప్రభుత్వాలు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి. కానీ, ప్రభుత్వాలు ఆ దిశగా పకడ్బందీగా పని చేస్తున్నాయా? అనే ప్రశ్నకు సమాధానం 'లేదు' అనే వస్తోంది. మట్టి విగ్రహాల

వల్ల కలిగే లాభాలపై ప్రచారం చేయడంతో పాటు పీవోపీ విగ్రహాల వల్ల కలిగే నష్టాలను ప్రభుత్వం విస్తృతంగా ప్రచారం చేస్తే జనంలో అవగాహన వస్తుంది. సామాజిక కార్యకర్తలు, పలు సంస్థలు మాత్రమే ఇప్పటికి ఈ విషయమై అవేర్‌నెస్ కల్పిస్తున్నాయి. ప్రభుత్వం సైతం క్రియాశీలకంగా మట్టి విగ్రహాల వాడకంపై క్యాంపెయిన్ చేస్తే బాగుంటుందని పలువురు సూచిస్తున్నారు. ఇక ఈ పీవోపీ విగ్రహాల తయారీకి ఆదిలోనే అడ్డుకట్ట వేస్తే బాగుంటుందన్న ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలించాలి. వారికి ఇతర ప్రత్యామ్నాయ ఉపాధిని చూపి పీవోపీ విగ్రహాల తయారీని నేరంగా ప్రకటించాలి. దాంతో పాటు అమ్మక దశలోనే పీవోపీ విగ్రహాలను అడ్డుకోవాలి. తద్వారా మాత్రమే పీవోపీ విగ్రహాల స్థానంలో మట్టి విగ్రహాల ప్రతిష్ట జరుగుతుందని పర్యావరణ వేత్తలు వివరిస్తున్నారు.

**మట్టి విగ్రహాలతో భూగర్భజలాల్లోకి ఊటలు హైక్**

'మట్టి' విగ్రహాలను సైతం కావాల్సినంత ఎత్తులో భారీగా తయారు చేసుకోవచ్చు. వివిధ ప్రాంతాల నుంచి తీసుకొచ్చిన బంక, నల్లరేగడి, ఎర్రమట్టితో తయారు చేసిన విగ్రహాల వల్ల ఎలాంటి నష్టం ఉండకపోగా మేలు మాత్రమే జరుగుతుందని చెప్తున్నారు నిపుణులు. మట్టి విగ్రహాలను చెరువులు లేదా కుంటలలో నిమజ్జనం చేయడం ద్వారా త్వరగా కరిగిపోవడంతో పాటు నేల మరింత సారవంతమవుతుంది.

ఫలితంగా భూగర్భజలాల్లోకి ఊటలు పెరిగే అవకాశాలు మెండుగా ఉంటాయి. ఈ చెరువుల్లో ఎండాకాలంలో మట్టిని తీసుకుని తమ పొలాల్లో పోసుకున్నట్లయితే రైతులకు ఇంకా మేలు జరుగుతుంది. సారవంతమైన నేల వల్ల పంటలు మరింతగా పండే అవకాశాలుంటాయి. ఇందుకు ప్రభుత్వం చొరవ చూపి ప్రజల్లో ఈ విషయాల పట్ల చైతన్యం నింపడంతో పాటు పౌర సమాజం, యువత 'మట్టి విగ్రహాల వాడకంతో పర్యావరణానికి కలిగే లాభాల' గురించి విస్తృతంగా జనంలోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆ దిశగా ప్రతీ ఒక్కరు తమ వంతుగా ప్రచారం చేయాలని పలువురు సామాజిక కార్యకర్తలు, పర్యావరణవేత్తలు, నిపుణులు కోరుతున్నారు.

## 'డబుల్' ఇండ్లు చెత్తమయం!?


ది. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ జిల్లా కలెక్టర్ ను పిలిపించి ఇండ్లను పరిశీలించి తాగునీరు, రహదారులు, పగిలిపోయిన తలుపులు, కిటికీల మరమ్మత్తు నిమిత్తం రూ. 7కోట్లు మంజూరు చేయించారు. కాగా, గతంలో కాంట్రాక్టర్లకు బాకీ పడ్డ డబ్బులు గత ప్రభుత్వ హయాంలో చెల్లించకపోవడంతో వచ్చిన నిధులన్నీ బాకీల ఖాతాలోకి వెళ్లిపోయాయి. దీంతో కథ మళ్లీ మొదటికి వచ్చినట్టయింది.

**– చెత్తాచెదారం ఏ'డబుల్' ఇండ్లు**

'డబుల్' ఇండ్లు అంటే నివాసయోగ్యమైన ఇండ్లలా కాకుండా చెత్తాచెదారం గుట్టలు గుట్టలుగా పేరుకుపోయి ఉండే ప్రదేశాలుగా మారిపోయాయి అని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. సోలిపూర్ శివారులో కట్టిన ఇండ్లను చూస్తే మీకు ఈ విషయం స్పష్టమౌతుంది. మున్సిపాలిటీ నగర చెత్త మొత్తం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో పారబోస్తుండడంతో పరిస్థితులు ఘోరంగా మారాయి. ఇళ్లలో కూడా చెత్తాచెదారం నింపారు. సోలిపూర్ గ్రామస్తులు ఈ చెత్తాచెదారం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజాప్రభుత్వంలోనైనా అర్హులైన లబ్ధిదారులను గుర్తించి.. ఇండ్ల వద్ద చెత్త వేయకుండా తగు చర్యలు తీసుకోవాలని, 'డబుల్' ఇండ్లు పూర్తిగా నిర్మాణం చేయించి లబ్ధిదారులకు ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు.



## వివాహాది శుభకార్యంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర



**వేద న్యూస్,శాయంపేట:**

శాయంపేట గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు గొట్టిముక్కుల చక్రపాణి అన్న కుమారుడు రాజేష్- స్వాతి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వస్త్రాలు అందించిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి. ఈ కార్యక్రమంలో వారి వెంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ మారేపల్లి నందం, యూత్ అధ్యక్షులు మారేపల్లి మోహన్, మాజీ ఉపసర్పంచ్ ధైనంపల్లి సుమన్, గ్రామశాఖ అధ్యక్షులు గాదె రాజేందర్, సీనియర్ నాయకులు దైనంపల్లి కరుణ్ బాబు, సోషల్ మీడియా కన్వీనర్ దాసి శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి మృతి

**వేద న్యూస్,శాయంపేట:**



ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా విద్యార్థి మరణించిన సంఘటన నేరేడుపల్లి లో చోటుచేసుకుంది. శాయంపేట ఎస్సై జక్కుల పరమేష్ తెలిపిన సమాచారం మేరకు ఆత్మకూరు మండల ంలోని హౌజ్ బుజుర్గు గ్రామానికి చెందిన షేక్ పరాజ్ అహ్మద్ పదహారు సంవత్సరాలు శాయంపేట మండలంలోని నేరేడుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. మంగళవారం సాయంత్రం నాలుగు గంటలకు స్కూల్ నుండి తన గ్రామం అయిన హౌజ్ బుజుర్గువెళ్తున్న క్రమంలో దారిలో అదే గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ సయ్యద్ ఉమర్ తన తో సహా ఇంకొక మంది పిల్లల్ని ఎక్కించుకున్నాడు .ఇంటికి వెళ్లే క్రమంలో నేరేడుపల్లి గ్రామ శివారులోని పల్లె ప్రకృతి వనం వద్ద డ్రైవరు అతివేగంగా అజాగ్రత్తగా ట్రాక్టర్ నడుపుతుండగా సడన్గా ట్రాక్టర్ బ్రేకు వేయగా ట్రాక్టర్ ట్రాలీ లో కూర్చొని ఉన్న షేక్ పరాజ్ అహ్మద్ ఒక్కసారిగా రోడ్డు మీద పడ్డాడు . రోడ్డు మీద పడిన వెంటనే తలకు ఛాతి మీద నడుము వద్ద బలమైన గాయాలు తగలగా వెంటనే వారి వెనకాల వస్తున్న గ్రామస్తులు చూడగా ఆరేపల్లిలోని ఎస్ ఎస్ ఆర్ హాస్పిటల్ కు తరలించిగా డాక్టర్లు అప్పటికే మరణించినట్లు తెలిపారు. విద్యార్థి తండ్రి షేక్ కమల్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# బడుగులకు అండగా 'నాయిని' అడుగులు

- నిరుపేదల సొంతింటి కల సాకారం
- 592 డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీ
- ఇంకెవరైనా అర్హులుంటే ఇస్తామని హామీ
- కాజీపేటలో బస్టాండ్ నిర్మాణానికి గట్టి ప్రయత్నాలు
- రాజేందర్‌రెడ్డి కృషితో 'పశ్చిమ' అభివృద్ధి పరుగులు





**వేద న్యూస్, హన్మకొండ ప్రతినిధి:**

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి నాయకుడిగానే కాకుండా..ప్రజాసేవకుడిగా ఆచరణలో పనులు చేసి ప్రజల మనసులో తనకంటూ ఓ ప్రత్యేక స్థానం ఉండేలా ముందుకు సాగుతున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. ఇప్పటికే బాలసముద్రం అంబేడ్కర్‌నగర్‌లో జీ ప్లస్ త్రీ విధానంలో నిర్మించిన 592 రెండు పడక గదుల ఇండ్లను అర్హులకు మంత్రులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో కేటాయింపు పత్రాలు ఇచ్చారు. త్వరలో కాజీపేటలో బస్టాండ్ నిర్మాణానికి సంబంధించి కేంద్ర రైల్వే శాఖ మంత్రి అంగీకారంతో పనులు చేపట్టనున్నట్టు తెలుస్తోంది.

**– పదేండ్లు పక్కనపెట్టారు!**

గత ప్రభుత్వ హయాంలో వరంగల్ పశ్చిమ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో అభివృద్ధి పనులు ఎక్కడేసిన గొంగడి అక్కడే అన్నట్టుగా ఉండగా, ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధికి 20 నెలల కాలంలోనే ప్రయత్నాలు చేస్తున్నారని అధికార పార్టీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. గత సర్కారు హయాంలో రూ.కోట్ల ప్రజాధనాన్ని ఖర్చు చేసి నిర్మించిన ఇండ్ల పంపిణీ మరువగా, నాయిని ప్రత్యేకంగా ఈ విషయమై దృష్టి సారించారు. ముఖ్యమంత్రి, సంబంధిత శాఖ మంత్రి దృష్టికి పలు మార్లు ప్రజల పడుతున్న ఇబ్బందులు వివరించి.. ఇండ్ల పంపిణీపై పట్టుపట్టి మరీ సాధించారు. మొత్తానికి ఇండ్లను అర్హులకు అందజేశారు. దీంతో వారు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. బడుగులకు అండగా నిలిచేలా నాయిని అడుగులు వేస్తున్నారని, ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని పేర్కొంటున్నారు.

**– ఏండ్ల కల త్వరలో సాకారం**

కాజీపేటలో బస్టాండ్ నిర్మాణం విషయమై నాయిని ఢిల్లీకి ఎంపీ కావ్య, జిల్లా ఎమ్మెల్యేలతో కలిసి వెళ్లి..బస్టాండ్ స్థలం గురించి చర్చించారు. రైల్వే స్టేషన్‌కు ఎదురుగా ఉన్న ఎకరం రైల్వే స్థలం పీపీపీ పద్ధతిన ఇవ్వడానికి కేంద్ర రైల్వే శాఖ మంత్రి సుముఖత వ్యక్తం చేసినట్టు సమాచారం. ఒకవేళ అదే జరిగితే మూడు దశాబ్దాల ఉద్యమానికి తెర పడనుంది. కాజీపేటలో బస్టాండ్ నిర్మించాలని మూడు దశాబ్దాలుగా(30 ఏండ్లు) స్థానికులు కోరుతున్నారు. ఈ బస్టాండ్ నిర్మాణంతో స్థానికంగా చుట్టుపక్కల ఉండే సుమారు 60 గ్రామాల ప్రజలకు హైదరాబాద్‌తో పాటు వివిధ గ్రామాలకు వెళ్లేందుకు రవాణా సదుపాయం చక్కగా ఏర్పడనుంది. ఏండ్ల నాటి కల ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి హయాంలో సాకారం అవుతుందనే అభిప్రాయాన్ని పలువురు స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. బస్టాండ్ నిర్మాణం జరిగితే నాయిని పేరు చిరస్థాయిగా ఈ ప్రాంత చరిత్రలో నిలిచిపోతుందని, మాటల నాయకుడిగా కాకుండా చేతల నేతగా ప్రజల మదిలో స్థానం పొందుతారని పేర్కొంటున్నారు.

# తాత్కాలిక ఆనందాలకు అలవాటు పడొద్దు

**వేద న్యూస్, రాజన్న సిరిసిల్ల:**




సిరిసిల్ల విద్యార్థులు తాత్కాలిక ఆనందాలకు అలవాటు పడద్దని, ప్రభుత్వ విద్యా వనరులను సద్వినియోగం చేసుకోవాలనీ రాజన్న సిరిసిల్ల జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం సూచించారు. బుధవారం రుద్రవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నశముక్తి భారత్ అభియాన్, మిషన్ పరివర్తన లో భాగంగా ప్రతిజ్ఞ దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేపించారు. అనంతరం జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం మాట్లాడుతూ ప్రభుత్వం ఇస్తున్న ఉచిత పుస్తకాలను చదివి ఉన్నత స్థాయిలో స్థిరపడాలని సూచించారు. చదవడం వల్ల మాత్రమే ఉన్నత స్థాయిలో స్థిరపడతారని చెప్పారు. సమాజంలో డ్రగ్స్, ఆల్కహాల్ అత్యంత ప్రమాదాలకు దారితీస్తున్నాయని, విద్యార్థులు వాటికి దూరంగా ఉండేందుకు ప్రయత్నించాలన్నారు. డ్రగ్స్ ని చాక్లెట్ల, సిగరెట్ల రూపంలో ఉచితంగా ఇచ్చి అలవాటు చేసే ప్రమాదం ఉందని అలాంటి వాటిని తిరస్కరించాలని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థుల అలవాట్లను గమనిస్తే వారు వ్యసనాలకు బానిస కాకుండా ఉంటారని చెప్పారు. ప్రతి పాఠశాలలో డ్రగ్స్ నియంత్రణ కోసం ప్రహరీ కమిటీలు పనిచేయాలని పేర్కొన్నారు. ప్రతిజ్ఞ చేసిన విద్యార్థులు పాటించాలని ప్రతిజ్ఞ నేపథ్యాన్ని తల్లిదండ్రులకు, కుటుంబలకు, స్నేహితులకు వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారిక కేంద్రం కోఆర్డినేటర్ రోజా, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవి లత,ఉపాధ్యాయులు, కమ్యూనిటీ ఎడ్యుకేటర్ మంద జనార్ధన్, కేసు వర్కర్ సుష్మా తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు డ్రగ్స్ కు దూరంగా ఉండాలి

**వేద న్యూస్, ఎల్లారెడ్డిపేట:**




విద్యార్థులు డ్రగ్స్ కు దూరంగా ఉండాలని ఎల్లారెడ్డిపేట ఎస్ ఐ కే.రాహుల్ రెడ్డి తెలిపారు. నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో విద్యార్థులతో మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటామని,డ్రగ్స్ నిరోధానికి తాము కూడా కృషి చేస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. మాదకద్రవ్యాల వినియోగం, విక్రయం నకు సంబంధించి పోలీసు లకు సమాచారం అందించి డ్రగ్స్ మహమ్మారి నిరోధానికి విద్యార్థులు, వారితల్లి దండ్రులు,కుటుంబసభ్యులు,విద్యార్థుల స్నేహితులు కృషి చేయాలని ఎస్ ఐ సూచించారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట పోలీస్ సిబ్బంది,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# డ్రగ్ మహమ్మరిని నిర్మూలిదం

**- భావితరాలకు మంచి భవిష్యత్తుని అందిద్దాం - ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్**

**వేద న్యూస్, రాజన్న సిరిసిల్ల :**



మాధకద్రవ్యాలపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన నాషా ముక్త్ భారత్ అభియాన్ ఐదు వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం మేరకు జిల్లాలో విద్యాసంస్థల్లో మాధకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.జిల్లా పోలీస్ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన మాధకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ కార్యక్రమంలో అధికారులు, సిబ్బందితో కలసి పాల్గొన్న జిల్లా ఎస్పీ .ఈ సందర్భంగా మాట్లాడుతూ..నేను మాధకద్రవ్యాలపై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామిని అవుతానని, డ్రగ్స్ రహిత జీవనశైలిని అనుసరిస్తూ, నాతో పాటు ఎవ్వరూ డ్రగ్స్ భారిన పడకుండా కృషి చేస్తానని, డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు మరియు అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు అందిస్తానని, డ్రగ్స్ రహిత సమాజాన్ని లక్ష్యంగా పెట్టుకున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని ప్రతిజ్ఞ చేపించడం జరిగిందన్నారు.డ్రగ్స్ నిర్మూలనకోసం జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యమై డ్రగ్స్ మహమ్మరిని నిర్మూలించి భావితరాలకు మంచి భవిష్యత్తు అందిద్దామని పిలుపునిచ్చారు.ప్రతి విద్యార్థి,యువత యాంటీ డ్రగ్ సోల్జర్ గా మారి మాధకద్రవ్యాల వలన కలుగు అనర్ధాలపై అవగాహన కల్పించాలన్నారు.సమాజంలో మాదక ద్రవ్యాలు సమూలంగా నిర్మూలించటలో యువత,ప్రజలు పోలీసువారికి సహకరించుటలో కీలక పాత్ర పోషించాలని కోరారు.

జిల్లాలో అక్రమంగా గంజాయి సేవించిన, క్రయవిక్రయాలు జరిపిన,కఠిన చర్యలు తప్పవని ఈసందర్భంగా హెచ్చరించారు.గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి ప్రతి పోలీస్ స్టేషన్ల పరిధిలో స్పెషల్ డ్రైవ్ లు ,నార్కోటిక్ జగిలాలతో తనిఖీలు నిర్వహిస్తూ అక్రమ గంజాయి రవాణాపై జిల్లా పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి ఉక్కుపాదం మోపుతున్నారని తెలిపారు.జిల్లాలో ఈసంవత్సరం 40 కేసులల్లో 98 మందిని అరెస్ట్ చేసిన 3.700 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.గంజాయికి సంబంధించిన సమాచారం సబంధిత పోలీస్ వారికి సమాచారం అందించి గంజాయి రహిత జిల్లాగా మర్చడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేషన్ అధికారి పద్మ,సి.ఐ లు నటేష్,రవి,ఆర్.ఐ లు రమేష్, మధుకర్, యాదగిరి,ఎస్.ఐ లు శ్రీకాంత్, ప్రేమంనందం, జునైద్, శ్రవణ్, శ్రీనివాస్,రమేష్,పోలీస్ సిబ్బంది,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నల్లబెల్లి స్టేషను తనిఖీ చేసిన సీపీ

**వేద న్యూస్, నల్లబెల్లి :**



నల్లబెల్లి పోలీస్ స్టేషను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించడంతో పాటు పోలీస్ సంబంధించిన పోలీస్ స్టేషన్ రికార్డులను సీపీ పరిశీలించారు. స్టేషన్ సిబ్బంది వివరాలతో పాటు, పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాలకు సంబంధించి కేసులు నమోదు, గోడవలపై ఆరా తీశారు. రౌడీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఉంచాలని, మత్తు పదార్థాలు, సైబర్ నేరాలపై ముమ్మరంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. పోలీస్ స్టేషన్ వచ్చే ఫిర్యారుదలపై తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం చేయాలని స్టేషన్ అధికారికి సూచించారు. పోలీస్ కమిషనర్ వెంట డీఎస్పీ అంకిత్ కుమార్, ఏసిపి రవీందర్ రెడ్డి, దుగ్గొండి రూరల్ సీఐ సాయి రమణ , ఎస్సై వి గోవర్ధన్, విజయ్,వేణు,వినయ్,రేవంత్ ,బాలు ,శ్రావణ్,ప్రభాకర్ సిబ్బంది పాల్గొన్నారు.

# న్యాయవాదుల విధుల బహిష్కరణ

– కోర్టు ప్రధాన ద్వారం ముందు నిరసన

**వేద న్యూస్,వేములవాడ :**



ఆసిఫాబాద్ కోర్టు చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్, న్యాయవాది పి. నరహరిపై కొంతమంది దాడి చేసి, గాయపరచడాన్ని ఖండిస్తూ వేములవాడ కోర్టు విధులను బుధవారం న్యాయవాదులు బహిష్కరించి కోర్టు ప్రధాన ద్వారం ముందు నిలిచిన తెలిపారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుండ రవి మాట్లాడుతూ న్యాయవాది నరహరి పై దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, న్యాయవాదులకు గన్ లైసెన్సు మంజూరు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కటకం జనార్ధన్, న్యాయవాదులు నేరెళ్ల తిరుమల్ గౌడ్, గుడిసె సదానందం, పొత్తూరు అనిల్ కుమార్, కొడిమ్యాల పురుషోత్తం, నక్క దివాకర్, నాగుల సంపత్ గౌడ్, సుంకపాక నవీన్, పంపరి శంకరయ్య, జెట్టి శేఖర్, కనికరపు శ్రీనివాస్, బొజ్జ నరేష్, గుడిపల్లి మహేష్ తదితరులున్నారు.

# భరోసా కేంద్రాన్ని తనిఖీ చేసిన సీపీ

**వేద న్యూస్, కరీంనగర్:**



కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ బుధవారం నాడు కరీంనగర్ కొత్తపల్లిలోని భరోసా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. తెలంగాణ పోలీస్ శాఖలోని ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో గత డిసెంబర్ నెలలో ప్రారంభమైన ఈ కేంద్రం పనితీరును, బాధితులకు అందిస్తున్న సేవలను ఆయన అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ కేంద్రంలోని సిబ్బందితో మాట్లాడి, రికార్డులను పరిశీలించి, వాటిని సక్రమంగా నిర్వహిం చాలని సూచించారు. బాధితులకు భరోసా కేంద్రం లో అందించే సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. కేసుల వివరాలను పరిశీలించిన ఆయన, నిందితులకు శిక్షలు పడేలా కృషి చేయాలని, బాధితులకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ, లైంగిక వేధింపులకు గురైన మహిళలు, అసభ్యకరమైన లైంగిక ప్రవర్తనకు లోనైన పిల్లలకు పోలీస్ స్టేషన్లు, ఆసుపత్రులకు దూరంగా సురక్షితమైన వాతావరణంలో చేయూత అందించేందుకే తెలంగాణ రాష్ట్ర పోలీసుశాఖ, ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని కమిషనరేట్ మరియు జిల్లాల్లో ఈ భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. బాధితులకు సేవలందించడంలో భరోసా కేంద్రాల ఏర్పాటు మంచి సత్ఫలితాలనిస్తోందని, లైంగిక వేధింపుల కేసుల్లో శిక్షల శాతం పెరిగిందని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలోఇన్స్పెక్టర్ శ్రీలత మరియు భరోసా కేంద్రం సిబ్బంది తదితర సభ్యులు పాల్గొన్నారు.

# భూమి అక్రమ పట్టా కేసులో వ్యక్తి అరెస్ట్

**వేద న్యూస్, రాజన్న సిరిసిల్ల:**




రాజన్న సిరిసిల్ల పట్టణానికి చెందిన వ్యక్తిని భూకబ్జా కేసులో పోలీసులు అరెస్ట్ చేసినట్లు విశ్వసనీయ సమాచారం. సిరిసిల్ల అర్బన్ పరిధిలోని ఓ వార్డుకు చెందిన ఆ వ్యక్తి గతంలో రెవెన్యూ సిబ్బందిగా పనిచేసి, అధికారులను తప్పుదోవ పట్టించి, రికార్డులు తారుమారు చేసి జిల్లాలోని చీర్లవంచ గ్రామానికి చెందిన ఓ మహిళకు చెందిన 2 ఎకరాల భూమిని అక్రమంగా పట్టా పొందాడు. కాగా ఆ మహిళ ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించగా, కోర్టు మహిళకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది.

జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు రెవెన్యూ అధికారి సిరిసిల్ల పోలీసు స్టేషన్ లో సదరు వ్యక్తిపై ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు ఆ వ్యక్తిని బుధవారం ఉదయం అరెస్టు చేసి, విచారిస్తున్నట్లు సమాచారం. కాగా తొమ్మిదవ ప్యాకేజీ కాలువ పనులకు ఆ రెండెకరాల్లో కొంత భూమిని ప్రభుత్వం సేకరించగా, దానికి సదరు వ్యక్తి నష్టపరిహారం కూడా పొందాడు. ఇంకా ఈ కాలువకు సంబంధించిన భూ సేకరణలో అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. కాగా చాలా రోజుల తరువాత భూమి అక్రమ పట్టా కేసులో వ్యక్తి అరెస్ట్ కావడం జిల్లా కేంద్రంలో హాట్ టాపిక్ గా మారింది.

# సిపిఎం ఆధ్వర్యంలో ఏచూరి జయంతి

**వేద న్యూస్, మఠంపల్లి :**




సిపిఎం జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి జయంతి ని మండల కేంద్రమైన మఠంపల్లి పార్టీ కార్యాలయం లో బుధవారం నిర్వహించారు. ఈ సందర్బంగా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు భూక్యా పాండు నాయక్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో పార్టీ అభివృద్ధి కోసం, పేద ప్రజల సమస్య లపై ఎన్నో పోరాటాలు నిర్వహించిన పోరాట యోధుడు ఏచూరి అని ఆయన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమం లో సీనియర్ నాయకుడు ఎస్. జగన్మోహన్ రెడ్డి, మండల కార్యదర్శి మాలోతు బాలు నాయక్, సి ఐ టి యు జిల్లా కమిటీ సభ్యులు సయ్యద్ రన్ మియా, దాట్ల వీరబ్రహ చారి తదితరులు పాల్గొన్నారు.

# దేశ సార్వభౌత్వాన్ని కాపాడుకుందాం

– రైతు ప్రజాసంఘాల పిలుపు

**వేద న్యూస్, వరంగల్ టౌన్:**



జాతీయ సంఘాల పిలుపులో భాగంగా ఆల్ ట్రేడ్ యూనియన్స్ రైతు సంఘాల ఆధ్వర్యంలో వరంగల్ చౌరస్తాలో ఎస్ కే యం జిల్లా అధ్యక్షుడు రాచర్ల బాలరాజు అధ్యక్షతన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక రైతు సంఘాల నాయకులు గన్నార రమేష్ ముక్కెర రామస్వామి సోమిరెడ్డి శ్రీనివాస్,ఈసంపల్లి బాబు,అక్కనపల్లి యాదగిరి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ సామ్రాజ్యవాద అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ భారతదేశంపై పెత్తనాన్ని చలాయిస్తూ దేశ సార్వభవాన్ని మంట కలుపుతూ మన దేశంపై తన వ్యాపార లాభాల కోసం 50 శాతం సుంకాలను విధించడం వల్ల దేశ ప్రజానీకాన్ని మంట కలిపే విధంగా ఉందన్నారు. ట్రంపు భారతదేశాన్ని యావత్ ప్రజానీకాన్ని తాకట్టు పెట్టే ప్రయత్నం కొనసాగిస్తూ ఉంటే దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఏమి చేస్తున్నట్లు ట్రంపు చట్టపట్టలేసుకొని మైత్రిని కొనసాగించిన పరిస్థితి ఏమైందన్నారు. 50శాతం సుంకాలను మన దేశంపై ఎందుకు విధించారు.దేశ ప్రజలకు నరేంద్ర మోడీ సమాధానం చెప్పాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. అమెరికా అధ్యక్షుడు ట్రంపు పాకిస్తాన్ పై కొత్తగా మైత్రిని కొనసాగిస్తూ మన దేశంపై శత్రుత్వాన్ని పెంచే విధంగా ముమ్మర ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. ట్రంపు తన ఆయుధాలను అమ్ముకోవడం కోసం పేద దేశాలపై పెత్తనం చలానిస్తున్నాడు అన్నారు. ఒక పక్కన ఇప్పటికే బీజేపీ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని దేశ ప్రజాస్వామ్యాన్ని మంటగలిపే విధంగా అమెరికా అధ్యక్షుని మన దేశాన్ని తాకట్టు పెట్టే విధంగా మోడీ ప్రయత్నం చేశారని అన్నారు. ఈ పది సంవత్సరాల కాలంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి నేటి వరకు ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్మికప్రజ వ్యతిరేకంగా పాలన కొనసాగిస్తుందన్నారు. మన దేశ మనుగడను కాపాడుకోవడం కోసం కార్మిక హక్కులను రక్షించుకోవడం కోసం పెద్ద ఎత్తున ఆందోళన ఉధృతం చేయాలని ప్రజా సంఘాల నాయకత్వం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు కార్మిక సంఘాల నాయకులు నర్రా ప్రతాప్, వీరగోని శంకరయ్య,చిర్రా సూరి,తిరుపతి, కోరబోయిన కుమార స్వామి ,మాలోత్ సాగర్, ఎండి యాకూబ్, బొట్ల శ్రీనివాస్, సుంకా మొగిలి, ఎండి మెహబూబ్ పాషా,మల్లికార్జున్, ఓదేల్ రత్నం,తదితరులు పాల్గొన్నారు.

వేద న్యూస్

గురువారం ఆగస్టు 14, 2025

# వ్యాపారంలో రాణించాలి..స్వయం సమృద్ధి సాధించాలి

**వేద న్యూస్, గంభీరావుపేట:**

ఇందిరా మహిళా శక్తి కింద ఎరువులు, ఫర్టిలైజర్ దుకాణాల ఏర్పాటు చేసుకునే అవకాశం పొందిన మహిళలు వ్యాపారంలోనూ రాణించాలని, స్వయం సమృద్ధి సాధించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకాంక్షించారు. ఇందిరా మహిళా కింద గంభీరావుపేటలో శ్రీ మణికంఠ గ్రామ సమైక్య మహిళా సంఘం ద్వారా ఏర్పాటు చేసిన ఎరువులు, విత్తనాలు దుకాణాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం మేరకు ఇందిరా మహిళ శక్తి కింద జిల్లాలోని మహిళా సంఘాలకు ఇప్పటికే క్యాంటీన్లు, డైరీ యూనిట్, కోడి పిల్లల పెంపకం, ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంక్,

ఇతర స్వయం ఉపాధి యూనిట్లను అందజేస్తున్నామని తెలిపారు. త్వరలో ఇందిరా మహిళా శక్తి జిల్లాలోని మహిళా సంఘాల సభ్యులకు రైస్ మిల్లులు, సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. జిల్లాలో మొత్తం 23 దుకాణాలు మహిళా సంఘాల ఆధ్వర్యలో ఏర్పాటు చేయనున్నామని, ఇందులో భాగంగా ఇప్పటికే పలు దుకాణాలు ప్రారం భించామని వివరిం చారు.



ఎరువులు, పురుగు మందుల దుకాణాలు ఏర్పా టు రాష్ట్రంలోనే ప్రథమ మని వెల్లడించారు. మహిళా సంఘాల బాధ్యులు ప్రణాళిక ప్రకారం నిర్వహించి రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరు వులు, పురుగు మందులు అందుబా టులో ఉంచాలని సూచించారు. రైతు లు తమ పరిధిలోని మహిళా సంఘా ల ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఎరువులు, పురుగు మందుల దుకాణాల్లో ఎరువులు విత్తనాలు, పురుగు మందులు కొనుగోలు చేసి మహిళలకు ఆర్థికంగా మద్దతు పలకాలని కోరారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వ రులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. అనంతరం రైతులకు ఎరువుల పంపిణీని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా దగ్గరుండి పర్యవేక్షించారు. జిల్లాలో ఎరువుల కొరత లేదని స్పష్టం చేశారు. అనవసర ప్రచారాన్ని రైతులు నమ్మవద్దని సూచించారు. జిల్లాకు సరిపడా యూరియా నిలువలు అందుబా టులో ఉన్నాయని వెల్లడించారు. ఈ మీకార్యక్రమ ంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కొమిరిశెట్టి విజయ, వైస్ చైర్మన్ అంజి రెడ్డి, తహశీల్దార్ మారుతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో కంట్రోల్ రూం ఏర్పాటు

**వేద న్యూస్, రాజన్న సిరిసిల్ల:**

రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సూచనల నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రానున్న రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించిన నేపథ్యంలో సంబంధిత అన్ని శాఖలను అప్రమత్తం చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. లోతట్టు ప్రాంతాలలో లో లెవెల్ కాజ్ వే ల వద్ద అప్రమత్త చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.రెవెన్యూ, పోలీస్, విద్యుత్, వ్యవసాయ, హెల్త్, పి.ఆర్, మిషన్ భగీరథ ఇతర శాఖల అధికారులు కంట్రోల్ రూంలో సేవలు అందిస్తున్నారని తెలిపారు.

ఈ నెల 13 వ తేదీ నుంచి 16 వ తేదీ వరకు అధికారులు అందుబాటులో ఉండి, వర్షాలు, వరదలతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు తగిన సమాచారం అందిస్తారు. సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని, వరద ప్రభావిత ప్రజలకు సహాయం చేసేలా సేవలు అందిస్తారు. 24 గంటలు ఆయా శాఖల అధికారులు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు.

భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేశామని, ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లయితే కంట్రోల్ రూమ్ నెంబర్లు టోల్ ఫ్రీ నెంబర్ 1800 233 1495, వాట్సాప్ సెల్ నెంబర్ 9398684240 లను వర్షం, వరద ప్రభావిత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రజలకు సూచించారు.జిల్లా, మండల స్థాయి అధికారులు



తమ, తమ కార్యాలయాల్లో, క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలన్నారు. వర్షాల కారణంగా ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లయితే అధికారులు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని, ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటికి రా వద్దని ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

# ముంపు నివారణకు ప్రత్యేక చర్యలు

- మేయర్ గుండు సుధారాణి
- కమిషనర్ తో కలిసి చింతల్ మైసమ్మ గుడి వద్ద డ్రైన్ పరిశీలన
- రూ.158 కోట్ల తో ముంపు సమస్య కు శాశ్వత పరిష్కారం

**వేద న్యూస్, వరంగల్ టౌన్:**

నగరం లో ముంపు నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు నగర మేయర్ గుండు సుధారాణి తెలిపారు.బుధవారం వరంగల్ నగర పరిధి చింతల్ మైసమ్మ గుడి వద్ద డ్రైన్ వాటర్ పనులను కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి పరిశీలించి సమర్ధవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వరంగల్ నగరం లోని డి కే నగర్, ఏం ఎన్ నగర్, లెనిన్ నగర్, అగర్తల, గిరిప్రసాద్ నగర్ శివ నగర్ ప్రాంతాలు ముంపునకు గురికావడం జరిగిందని అట్టి ప్రాంత వాసుల కోసం ముందస్తుగా పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి వారిని సురక్షితం గా ఉంచడం జరిగిందని,ఇట్టి కేంద్రాల్లో వారికి మంచి నీరు, ఆహారం అందజేస్తున్నామని ప్రస్తుతం పరిస్థితి నియంత్రణలో ఉందని ఇందుకు శాశ్వత పరిష్కారం గా భద్రకాళి బండ్ ప్రాంతం లో రూ.158 కోట్ల వ్యయం తో పనులు పూర్తయితే ఈ పరిస్థితి తలెత్తే అవకాశం ఉండబోదని అట్టి పనులు పురోగతిలో ఉన్నాయని నీరు బయటకు వెళ్లుటకు గేట్ లను ఏర్పాటు చేసినట్లయితే ఇబ్బందులు తొలగిపోతాయని, బల్దియా నియోజకవర్గ పరిధి లో గల వర్ధన్నపేట, వరంగల్ (పశ్చిమ) పరకాల లను జోన్ లుగా విభజించి చేయడానికి



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యు జీ డి తో పాటు స్ట్రాం వాటర్ లకు సంబంధించి డి పి ఆర్ సిద్ధం చేయాలని సూచించడం జరిగిందని జోన్ ల వారిగా గాని ఏది ముఖ్యమైతే దాన్ని పరిగణ లోకి తీసుకోవడం జరుగుతుందని ఇందుకోసం శాసనసభ్యులు ప్రజాప్రతినిధులం అందరితో కలిసి ముఖ్యమంత్రి వద్దకు తీసుకువెళ్లడం జరుగుతుందని మేయర్ అన్నారు.కమిషనర్ మాట్లాడుతూ భారీ వర్షం వల్ల నగర పరిధి లో 30 కి పైగా కాలనీలు సుమారు వెయ్యి కుటుంబాలు ముంపు తీవ్రతను ఎదుర్కొన్నాయని వారికి పునరావాసం కల్పించడానికి నగరం లో 6 ప్రాంతాల్లో షెల్టర్ హోమ్స్ ఏర్పాటు చేశామని గత రాత్రి నుండి భారీ వర్షాలు లేకపోవడం వల్ల ఇబ్బందులు లేవని పునరావాస కేంద్రాలలో ఆహారం మంచి నీటితోపాటు బ్లాంకెట్లను కూడా అందజేస్తున్నామని,ఈ నెల 16 వరకు భారీ వర్ష సూచనలు ఉన్నాయని ఇందుకోసం బల్దియా అధికారులు సిబ్బంది అందుబాటులో ఉన్నారని టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేశామని జవాన్ లతో పాటు ప్రత్యేకం గా మాన్ సూన్ బృందాలు ఫీల్డ్ లో పనిచేస్తున్నాయని అవసరమున్న చోట్ల జెసిబి లతో కచ్చా కాలువల.ద్వారా నీటిని తరలిస్తున్నామని ఏదైనా ఫిర్యాదు వచ్చినప్పుడు అధికారులు వెంటనే స్పందిస్తున్నారని సోమవారం అర్ధ రాత్రి రెండు గంటలు కురిసినభారీ వర్షానికి 27 సెం.మీ వర్షపాతం నమోదు కావడం జరిగిందని సమస్యను అధిగమించడానికి స్ట్రాం వాటర్ డ్రైన్ ను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని, ప్రజా ప్రతినిధుల సహకారం తో స్ట్రాం వాటర్ డ్రైన్ ను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని, రైల్వే ట్రాక్ నుండి నీరు వెళ్ళిపోవడానికి 12 వెంట్స్ సరిపోవడం లేదని కమిషనర్ తెలిపారు.ఈ కార్యక్రమం లో ఇంచార్జి ఎస్ ఈ మహేందర్ ఏం హెచ్ ఓ డా.రాజేష్ ఇంచార్జి ఈ ఈ సంతోష్ బాబు డి ఈ లు రవి కిరణ్ మొజామిల్ తదితరులు పాల్గొన్నారు.

# చల్లంగా చూడు పోచమ్మ తల్లి

**వేద న్యూస్, హన్మకొండ:**

గ్రేటర్ వరంగల్ 57వ డివిజన్ ప్రాంతంలో గోకుల్ నగర్ లో శ్రావణమాస బుధవారం రోజు కావడంతో భక్తులు పోచమ్మ తల్లికి మొక్కలు చెల్లించుకున్నారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా బోనాలు సమర్పించారు. బుధవారం హన్మకొండ గోకుల్ నగర్ లో ని ఆయా ప్రాంతాల ప్రజలు భక్తిశ్రద్ధలతో పోచమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి పుష్పాలంకరణ గావించారు.పలు డివిజన్ల భక్తులు అంగరంగ వైభవంగా డప్పు చప్పట్లతో, సన్నాయి మేళాల నడుమ బోనాలతో అలాయానికి చేరుకుని పోచమ్మ తల్లికి బోనాలను సమర్పించారు.కోళ్లు, మేకలు,కల్లు కావళ్లతో చేరుకున్నారు.పోచమ్మ దేవాలయం భక్తుల రాకతో సందడి గా మారింది.భక్తులు గుడి బయటి నుంచి మొక్కలు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో దేవాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు చాతబోయిన వెంకన్న,బొంగు రాజు యాదవ్,గోకుల్ యాదవ సంఘం అధ్యక్షులు బంక రమేష్ యాదవ్, బంక సతీష్- బంక చందు,వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# నేడు మఠంపల్లిలో తిరంగా యాత్ర

**వేద న్యూస్,మఠంపల్లి :**



పార్టీలకు అతీతంగా మఠంపల్లి లో నిర్వహించే తిరంగా యాత్ర ను మండల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని బి జె పి మండల అధ్యక్షులు బొమ్మనబోయిన వెంకట శివ పిలుపునిచ్చారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఆగస్టు 15తో భారత దేశానికి స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా పార్టీలకు, కుల మతాలకు అతీతంగా జరిగే తిరంగా యాత్రను జయప్రదం చేయాలని కోరారు.

# పరిశోధన గ్రంథం ఆవిష్కరణ

## - హిస్టరీ అండ్ కల్చర్ ఆఫ్ గొల్లస్ ఇన్ తెలంగాణ

**వేద న్యూస్, కరీంనగర్ :**



కాకతీయ విశ్వవిద్యాలయం చరిత్ర డిపార్ట్మెంట్ ప్రొ. తాళ్ళపల్లి మనోహర్ పర్యవేక్షణలో పరిశోధన చేసిన పరిశోధక విద్యార్థి డాక్టర్ పోతరవేణి తిరుపతి రచించిన “హిస్టరీ అండ్ కల్చర్ అఫ్ గొల్లస్ ఇన్ తెలంగాణ” అనే పరిశోధక గ్రంథంను వైస్ ఛాన్స్ లర్ ప్రొ. కె. ప్రతాప్ రెడ్డి చేతుల మీదుగా బుధవారం తన చాంబర్ లో ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొ. వి. రామచందర్ రిజిస్టర్, ప్రొ. బానోత్ సురేష్ లాల్, డీన్ సోషల్ సైన్స్, ప్రొ. తాళ్ళపల్లి మనోహర్, ప్రిన్సిపాల్, యూనివర్సిటీ కళాశాల తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**వేద న్యూస్, వరంగల్ టౌన్:**

వరంగల్ ఏవివి జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కోడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మత్తు పదార్థాల వ్యతిరేకంగా “నష ముక్త్ భారత్” అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ డాక్టర్ శ్రీధర్ సుమన్ మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలకు ఇతర వ్యసనాలకు దూరంగా ఉండాలని తద్వారా తమ లక్ష్యాన్ని నిర్దేశించుకుని క్రమశిక్షణతో, పట్టుదలతో, లక్ష్యం సాధించి ఉన్నత పౌరులుగా ఎదగాలని అన్నారు. అలాగే కళాశాల ప్రిన్సిపాల్ భూజేందర్ రెడ్డి ఎన్ఎస్ఎస్ అధికారి కోడి మాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏ వి వి కళాశాల విద్యార్థులు అన్నిరంగంలో ముందుంటారని ముఖ్యంగా సమాజ రుగ్మతలపై ప్రజలకు చైతన్య, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారని ఈ “నష ముక్తు భారత్ “లో మా విద్యార్థులు పాల్గొని చుట్టుపక్కల వారికి కూడా మత్తు పదార్థాల యొక్క అనర్థాలను తెలియజేపి ఎవరైనా మత్తు పదార్థాలు అమ్మినచో కలిగినచో వారి యొక్క ఇన్ఫర్మేషన్ స్థానిక అధికారులకు తెలియజేస్తామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం డ్రగ్ వ్యతిరేక పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టరే ఎస్ అనిత ,సంజీవ, డాక్టర్ శ్రీధర్ ,సప్న ,డాక్టర్ బి గోపి విద్యార్థులు సన, సహిస్తా, దేవిశ్రీప్రసాద్, సాకేత్, నవ్య, రాజకుమార్ ,చిరంజీవి, దస్తగిరి, సాత్విక్, సాకేత్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి అవకాశాలుపై అవగాహన

## - టామ్ కామ్ ఉపాధి అవకాశాలపై పత్రిక ప్రకటన విడుదల

**వేద న్యూస్, పెద్దపల్లి :**

పెద్దపల్లి జిల్లాలో ఆగస్టు 26,రోజున విదేశాల్లో ఉపాధి అవకాశాలపై కలెక్టరేట్ లో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ ఓవర్సీస్ మాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ ద్వారా రాష్ట్ర యువతకు సురక్షితమైన చట్టబద్ధమైన విదేశీ ఉపాధి అవకాశాలను కల్పించడం జరుగుతుందని అన్నారు. టామ్ కామ్ విదేశీ నియామకదారులతో అనుసంధానం చేసి, అవసరమైన డాక్యుమెంటేషన్, శిక్షణ, ప్లేస్‌మెంట్ వంటి సదుపాయాలు కల్పిస్తుంది అని కలెక్టర్ తెలిపారు. జపాన్ లో ప్రస్తుతం నర్సింగ్ కేర్ (రూ.14-16 లక్షలు వార్షిక ప్యాకేజ్), జర్మనీ లో ఎలక్ట్రిషియన్ (రూ.32.76- 34.80 లక్షలు వార్షిక ప్యాకేజ్), ఇజ్రాయెల్ లో కన్స్ట్రక్షన్ వర్కర్(రూ.19.20 లక్షలు వార్షిక ప్యాకేజ్), ఫిజీ - ఫిట్టర్ / ఎలక్ట్రిషియన్ / సర్వీస్ టెక్నీషియన్ ( రూ.6-10 లక్షలు వార్షిక ప్యాకేజ్) గ్రీస్ - హౌస్‌కీపింగ్ / వెయిటర్ / ఎలక్ట్రిషియన్ / మేసన్ (రూ.12లక్షలు వార్షిక ప్యాకేజ్), ఇతర అవకాశాలు పోర్చుగల్, యుఏఈ దేశాల్లో అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఆగస్టు 26న పెద్దపల్లి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10 గంటలకు టామ్ కామ్ ద్వారా విదేశాలలో ఉపాధి అవకాశాల పై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఆసక్తి గల అభ్యర్థులు తమ సందేహాలను నివృత్తి చేసుకొని టామ్ కామ్‌లో నమోదు చేసుకోవాలని కలెక్టర్ కోరారు. టామ్‌కామ్‌కి దరఖాస్తు చేసుకోవడానికి సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జనరల్ మేనేజర్, జిల్లా పరిశ్రమల కేంద్రం, గది నెంబర్. (231) సంప్రదించాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.ఇది నిరుద్యోగులకు చక్కటి అవకాశం అని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

# భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ఎస్ఈ

**వేద న్యూస్, వరంగల్:**

భద్రకాళి అమ్మవారిని టీఎస్ఎన్పీడీసిల్ ఎస్ ఈ శ్రీనివాస్ బుధవారం కుటుంబ సమేతంగా దర్శించుకొని.. అమ్మ వారికి చీరే సారె సమర్పించారు. అనంతరం వేద పండితుల ఆశీర్వచనాలు అందుకొని అమ్మ వారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎడతెరిపి లేని వర్షాల వల్ల ఏర్పడిన విద్యుత్ సరఫరా అంతరాయాన్ని పునరుద్ధరించి నిరంతర సరఫరాను అందిస్తామని, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూస్తూ ముందస్తు చర్యలకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. వర్షం పడుతున్న సమయంలో కరెంటు స్తంభాలకు దూరంగా ఉంటూ, ఏదైనా కరెంటు వైర్లు తెగినప్పుడు బయటకు రాకుండా జాగ్రత్త పడాలని, వెంటనే తమకు సమాచారం అందించాలని కోరారు. అందరూ సంతోషంగా ఉండాలని అమ్మ వారిని కోరుకున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆయనతో పాటు దేవస్థాన ట్రస్ట్ బోర్డు మెంబర్ ఓరుగంటి పూర్ణచందర్, సిల్వర్ క్రౌన్ స్కూల్ డైరెక్టర్ వడిచర్ల ప్రసాద్, 29 వ డివిజన్ బీజేపీ నాయకులు రఘు తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073